బిందు సేద్యం యూనిట్స్‌కు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

బిందు, తుంపర సేద్య పరికరాలు ప్రభుత్వ రాయితీపై అందించేందుకు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పథకం సంచాలకులు దుర్గేష్ తెలిపారు. బిందు సేద్యం విధానంలో ఎరువులపై ఖర్చు తగ్గుతుందన్నారు. ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగి పంట దిగుబడి, నాణ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాకు 2024-25కు 9,000 హెక్టార్ల భౌతిక లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో రైతు ఆధార్ కార్డు, భూమి యాజమాన్య పత్రం నకలుతో, తమ పేర్లను విలేజ్ హార్టికల్చర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా ఎపిఎంఐపి యాప్‌లో నమోదు చేసుకోవాలని పథక సంచాలకులు తెలిపారు. జిల్లాలోని రైతాంగం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డెంగీ ఫియర్...

- ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడీ
- ప్లేట్‌లెట్స్ సాకుతో రూ.వేలల్లో వసూలు
- ఆందోళనలో రోగుల బంధువులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలోని కార్పొరేట్ ఆసుపత్రులు, ప్రైవేట్ క్లినిక్స్ డెంగీ జ్వర పీడితుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. వర్షాకాలం దాటి శీతాకాలం వచ్చినా అప్పుడప్పుడు వర్షాలు పడుతుండడంతో జిల్లాలోని చాలా చోట్ల నీటి నిల్వలు ఉండడంతో దోమల, ఈగల సంతతి పెరిగిపోతుంది. వీటితో పాటు ప్రస్తుతం రాత్రి వేళ చల్లటి వాతావరణం ఉండడంతో ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, జలుబుతో ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక సాధారణ, వైరల్ ఫీవర్లు వచ్చిన ప్రజలు హడలిపోతున్న తరుణమిది. ఈ భయమే ప్రైవేట్ ఆసుపత్రులకు, డయాగ్నొస్టిక్ సెంటర్లకు ఆదాయం తెచ్చి పెడుతోంది. దీంతో ఎన్ఎస్-1 పరీక్ష నిర్వహించి పాజిటివ్ రాగానే డెంగ్యూగా నిర్ధారించేస్తున్నారు. కేవలం ఎన్ఎస్-1 పరీక్ష ద్వారా డెంగ్యూ నిర్ధారణ చేయలేమని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారే తప్ప డెంగ్యూ కాకపోయినా అందుకు తగ్గట్టుగా చికిత్సలు అందిస్తూ ప్రజలను అమాయకులను చేసి దోచుకుంటున్న వారిపై మాత్రం దృష్టి సారించడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాల్లో ఇప్పటి వరకు అధికారుల గణాంకాల ప్రకారం డెంగీ కేసులు జనవరి నుంచి 72, మలేరియా 6 నమోదయ్యాయని పేర్కొంటున్నా నిత్యం పదుల సంఖ్యలో పలు ఆసుపత్రుల్లో డెంగ్యూకు సంబంధించిన చికిత్సలను అందిస్తుండడం గమనార్హం. ఎవరైనా జ్వరంతో ఆసుపత్రికి వస్తే అన్ని రకాల పరీక్షలు పేరుతో, ఆసుపత్రిలో బెడ్లు ఛార్జీలు, చికిత్స ప్రారంభించాక అయ్యో ఖర్చుకు హద్దే ఉండడం లేదని వాపోతున్నారు.

డెంగీ సాకుతో పలు రకాల పరీక్షలు

జ్వరంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే డెంగ్యూగానే నిర్ధారించి చికిత్సలు అందిస్తున్నారు. వైరల్ ఫీవర్తో వచ్చిన రోగులకు డెంగ్యూ చికిత్సనే అందిస్తున్నారు. ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్లతో కుమ్మక్కై చిన్నపాటి జ్వరానికి సైతం రక్త పరీక్షలు చేయిస్తూ కొద్ది మొత్తంలో రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గినా డెంగ్యూకు అందించే చికిత్స మాదిరి చికిత్సలు అందిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలుస్తోంది. ఒకవేళ డెంగ్యూ అని నిర్ధారణ చేసినా రెండు నుంచి మూడు రోజుల వరకు చికిత్సలు అందించిన ప్లేట్‌లెట్స్ పెరగక పోవడం వల్ల పరిస్థితి విషమిస్తుందని భయపడి కుటుంబికులు రోగిని విశాఖపట్నం లేదా విజయవాడ తరలించి చికిత్సలు చేయించుకుంటున్నారు. ఈ తరహా తరలింపునకు ఆర్ఎంపిలు ఏజెంట్లుగా మారిపోతున్నారు. రోగులను కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించి కమీషన్ల ద్వారా తిరిగి ఆర్థిక ప్రయోజనం పొందుతున్నారు.

ప్లేట్‌లెట్స్ చూపించి దోపిడీ

డెంగ్యూ జ్వరం కారణంగా రక్తంలో ప్లేట్‌లెట్స్ ఎక్కువ సంఖ్యలో పడిపోవడం పరిపాటి. ఈ సమస్యను ప్రధానంగా చూపించి పలు ప్రైవేట్ ఆసుపత్రులు దోచుకుంటున్నాయి. సాధారణంగా ప్లేట్‌లెట్స్ ఒక్క డెంగ్యూ జ్వరంలోనే కాక వైరల్ ఫీవర్, చికున్‌గున్యా రక్త సంబంధిత సమస్యలతోను తగ్గుతుంటాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ప్లేట్‌లెట్స్ ఎప్పుడు తగ్గినా అంత ప్రమాదకరం కావు. ప్రతి వ్యక్తి శరీరంలో సాధారణంగా లక్ష నుంచి మూడున్నర లక్షల వరకు ప్లేట్‌లెట్స్ ఉంటాయి. ఆయా సమస్యలు వచ్చినప్పుడు వీటి సంఖ్య కొంత మేర తగ్గినప్పటికీ ప్రాణానికి హాని కలిగేంత స్థాయిలో తగ్గేందుకు అవకాశం ఉండదని పేర్కొంటున్నారు. డెంగ్యూ బారినపడిన వారిలో కూడా 10-20 వేలకు ప్లేట్‌లెట్స్ తగ్గినప్పుడు మాత్రమే ప్రమాదకరమని ప్రభుత్వ వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే ప్రైవేట్ ఆసుపత్రులు జ్వరంతో వచ్చిన వెంటనే పరీక్షలు అంటూ అవసరమున్నా లేకపోయినా చికిత్సలు చేస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీని ఆరోగ్యశాఖ అరికట్టాలని రోగులు వారి బంధువులు కోరుతున్నారు.

జ్వరాలపై ప్రత్యేక కార్యాచరణ

జిల్లాలో సీజనల్ వ్యాధులు, ముఖ్యంగా జ్వరాలు అధికంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిల్లో సైతం వైద్యం అందుబాటులో ఉంది. రెండు రోజులకు మించి జ్వరం ఉంటే రోగులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. పరీక్షల అనంతరం డెంగీ అని గుర్తిస్తే వైద్యం అందిస్తున్నాము. ఫీవర్ సర్వే ద్వారా జ్వర పీడితులను గుర్తిస్తున్నాము.

డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి.

క్విట్ ఇండియా స్ఫూర్తితో కేంద్రంపై పోరాటం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆందోళన నిర్వహిస్తున్న వామపక్షాలు, ప్రజా సంఘాల నేతలు

ఆగస్టు 9న క్విట్ ఇండియా దినోత్సవం ఉద్యమ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదామని కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజాసంఘాలు పిలుపు ఇచ్చాయి. స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసనకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర్ బాబు అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టి.అరుణ్ మాట్లాడుతూ పదేళ్లలో బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని అణిచివేస్తూ కార్పొరేట్లకు పూర్తిగా కొమ్ము కాసిందని విమర్శించారు. మోడీ తాను అధికారంలోకి వస్తే దేశంలో రైతులు ఆత్మహత్యలు నిర్మూలిస్తానని నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తానని ప్రతి పౌరుడి ఖాతాలో అవినీతి సొమ్ము తీసుకువచ్చి జమ చేస్తానని చెప్పి పదేళ్ల పూర్తయినా రైతన్నల ఆత్మహత్యలు మరింత పెరిగాయన్నారు. సోమనాథ్ కమిషన్ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు మద్దతు ధర కల్పిస్తానని చెప్పి రైతాంగానికి వ్యవసాయ కూలీలకు నష్టం చేసే విధంగా మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చారన్నారు. నిరుద్యోగ సమస్య నేడు ప్రభుత్వం చేయి దాటిపోయిందని, నోట్లు రద్దయ్యి పదేళ్లు పూర్తయినా ఏ ఒక్కరి ఖాతాలో డబ్బులు జమ కాలేదన్నారుఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపాక మధు, జిల్లా కన్వీనర్ కె.రాంబాబు, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కె.జోజి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జ్యోతి రాజు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్ మూర్తి, జిల్లా కోశాధికారి కెఎస్.వి.రామచంద్రరావు, జిల్లా సహాయ కార్యదర్శి బి.పూర్ణిమరాజు, జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్, ఎఐటియుసి నాయకులు కొండలరావు, రామారావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వై.బేబీరాణి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.అన్నామణి, జిల్లా కోశాధికారి ఎం.వెంకటలక్ష్మి, ఐద్వా సీనియర్ నాయకులు టి.సావిత్రి, సిపిఎం సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వై.భాస్కర్, కార్యదర్శి ఎన్.రాజా, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సునీల్, డివైఎఫ్ఐ నాయకులు దగ్గు అశోక్, పాల్గొన్నారు.

బుద్ధదేవ్ బట్టాచార్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

బుద్ధదేవ్‌కు నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

బెంగాల్ కమ్యూనిస్టు ఉద్యమంలో బుద్ధదేవ్ భట్టాచార్య పాత్ర ఎంతో విలువైందని, జ్యోతిబసు తరువాత ప్రజలు అభిమానించే నాయకునిగా ఆయన ఎదిగారని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. బెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్ భట్టాచార్యకు శుక్రవారం ఘనంగా నివాళు లర్పించారు. నగర కార్యదర్శి బి.పవన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత బుద్ధదేవ్ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, ఎస్ఎస్.మూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య ప్రజా ఉద్యమాలతోపాటు రచయితగా సాంస్కృతిక ఉద్యమంతో ఆయన జీవితం ముడిపడి ఉందన్నారు. బెంగాల్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమం తణమూల్ అరాచక ప్రవర్తన వల్ల మధ్యలోనే ఆగిపోయిందని చెప్పారు. ఉపాధి కల్పన చాలా ముఖ్యమైన అంశంగా ఆయన పరిగణించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుందర్ బాబు, జె.రాంబాబు, తాతారావు, మోహన్, సావిత్రి, రామకృష్ణ, బేబీ రాణి, ప్యారీ, రాజా, రాంబాబు, భాస్కర్, అశోక్, అన్నామణి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం

ప్రజాశక్తి-కడియం

జల జీవన్ మిషన్‌కి సంబంధించి పల్స్ సర్వే, ఆజాదీకీ అమృత్ మహోత్సవ్‌కు సంబంధించి హర్ ఘర్ తీరంగాపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు ఎంపిడిఒ జి.రాజ్ మనోజ్ తెలిపారు. పల్స్ సర్వేకి సంబంధించి రక్షిత తాగునీటి కోసం ప్రతి ఇంటికీ కుళాయిలు ఉన్నాయా.. ఉంటే ఆ నీటిని ప్రజలు ఏవిధంగా ఉపయోగిస్తున్నారు. తాగడానికి ఉపయోగిస్తున్నారా లేకపోతే ఎందుకు ఉపయోగించడం లేదు మొదలైన వివరాలను యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు. ఈ నెల 9 నుంచి 13 వరకూ ఈ సర్వే జరుగుతుందన్నారు. ఆజాదీకి అమత్ మహోత్సవ్‌కు సంబంధించి హర్ ఘర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలు జెండాలతో ర్యాలీలు నిర్వహించాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా ప్రతి గ్రామానికీ ఒక నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించామని తెలిపారు.

తనను వేధిస్తున్నారని మహిళ ఆవేదన

ప్రజాశక్తి - సీతానగరం

ముగ్గళ్ళ గ్రామానికి తలశిల నాగేశ్వరరావు, అతడి కుమారులు రెండేళ్లుగా తనను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారనిచెందిన తలశిల దుర్గ వాపోయారు. తన భర్త మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించగా ఇద్దరు పిల్లలతో తాను ఎన్నో బాధలు పడుతున్నానని తెలిపారు. నాగేశ్వరరావు తన బిల్డింగును రెండేళ్లుగా భోజనం హోటల్‌కు అద్దెకి ఇవ్వగా వారు వాడిన అపరిశుభ్రమైన నీటిని, బాత్రూం నీటిని, హోటల్లో మిగిలిపోయి కుళ్ళిన వ్యర్థాలను తమ స్థలంలోకి వచ్చేలా వేస్తున్నారని తెలిపారు. దోమలు, ఈగలతో తమ ప్రాంతమంతా దుర్వాసన వెదజలుతోందన్నారు. దీంతో ఇటీవల పలుమార్లు తాము అనారోగ్యం బారిన పడ్డామన్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తనపై హత్యా ప్రయత్నం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు కలుగజేసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

పంచాయతీ సభ్యుల దౌర్జన్యం

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురం గ్రామ పంచాయతీలో దళిత మహిళా సర్పంచ్‌నైన తనపై పెత్తందారీ సభ్యులు ఇద్దరు దౌర్జన్యానికి దిగుతున్నారని సర్పంచ్ ఇందుగమెల్లి చంద్రలీల ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పంచాయతీ పాలనా వ్యవహారాల్లో వార్డు సభ్యులు కాంద్రు శ్రీనివాసరావు, యలమాటి వీర్రాజు తలదూరుస్తున్నారని, తనను ఎలాగైనా సర్పంచ్ పదవి నుంచి దించి వేయాలని కుట్రలు చేస్తున్నారని తెలిపారు. పాలనా వ్యవహారాలు మొత్తం వారే చూస్తూ తనను నామమాత్రపు సర్పంచ్‌ను చేసేశారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అదనపు సిబ్బందిని నియమించడం, డంపింగ్ యార్డు ఇష్టానుసారం మార్చివేసి, వేరే ప్రాంతానికి తరలించారు. గ్రామంలో పారిశుధ్య పనులను కూడా సరిగ్గా నిర్వహించడం లేదన్నారు. ఎందుకిలా చేస్తున్నారని ప్రశ్నిస్తే తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదు చేసి వారి అనుచరులతో పంచాయతీ కార్యాలయానికి వచ్చి యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.

కొవ్వూరు డిఎస్‌పిగా దేవకుమార్

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

కొవ్వూరు డిఎస్‌పిగా జి.దేవ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1991లో ఎస్ఐగా అమలాపురంలో పోలీస్ శాఖలో చేరానని, 2006లో సిఐగా ప్రమోషన్ పొందానని 2019 నుంచి డిఎస్‌పిగా సిఐడిలో పనిచేస్తూ ఎన్నికల తరువాత బదిలీలో కొవ్వూరు వచ్చినట్టు తెలిపారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

జిల్లాలో పలుచోట్ల శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం రూరల్ స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఆదివాసి దినోత్సవం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన నిర్వహించారు. ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్ చౌదరి, ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, ఎస్‌పి డి.నరసింహ కిషోర్, ఇన్‌ఛార్జి జెసి జె.నర్సింహులు, ఆర్‌డిఒ శివజ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు కెఎన్.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఆదివాసీలుగా పుట్టిన అనేక మంది ప్రముఖులుగా చరిత్రలో వారి కోసం కొన్ని పేజీలు కేటాయించుకున్నారని, అదే తరహాలో గిరిజన విద్యార్థులందరూ లక్ష్యాలు నిర్ణయించుకుని సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గిరిజన విద్యార్థుల చదువుతున్న పాఠశాలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గహాలు, సాధారణ పాఠశాలలోను వారికి మౌలిక సదుపాయాల అందించే దిశగా ఈ ఏడాది ప్రణాళిక ద్వారా అందిస్తామన్నారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యతపై దృష్టి సారించి సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉండి తోటి వారికి ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిల సాంప్రదాయ నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. తొలుత స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి కంబాల చెరువు వరకు ర్యాలీ నిర్వహించారు.

గోపాలపురం గోపవరం మండల పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు మల్లికార్జునరావు,ఉపాధ్యాయులను విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. హెచ్ఎం ఫణి కుమార్ శర్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, ఇమామ్, స్వప్న, సంధ్య, ఆశాజ్యోతి, సిఆర్‌పి కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

రాజానగరం ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవంలో విసి ఆచార్య వై.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఒఎన్‌జిసి (ప్రొడక్షన్స్) జనరల్ మేనేజర్ పట్టాసి జగన్నాథరావు, సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయనిర్మల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తూ కూచిపూడి డిప్లొమా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ పి.విజయనిర్మల, మాధవి మౌళి, ఎన్ఎస్ఎస్ పిఒలు డాక్టర్ శీలం రాజ్యలక్ష్మి, డాక్టర్ ఎం.సుజాత, డాక్టర్ ఆర్ఎస్.వరహాలదొర, డాక్టర్ బాలసత్యనారాయణ పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ ప్రశాంతి, ఎంఎల్ఎ బలరామకృష్ణ

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- గోకవరం

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఆనందరావు

మండలంలోని గుమ్మళ్ళ దొడ్డి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కె.లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించారు. కోరుకొండ పిహెచ్‌సి కంటి వైద్యులు డాక్టర్ సిహెచ్.ఆనందరావు పాల్గొని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. సిహెచ్ఒ ఎం.జానకి, ఎ.సావిత్రి పాల్గొన్నారు.

13 వరకూ చేనేత వస్త్ర ప్రదర్శన

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

నగరంలోని ఆల్ బ్యాంక్ కాలనీ, జెఎన్ రోడ్డులోని జెకె.గార్డెన్స్‌లో సిల్క్ ఇండియా హాండ్లూమ్ వస్త్ర ప్రదర్శన ఆగస్టు 9 నుంచి 13 వరకు కొనసాగుతుందని ఆర్గనైజర్ సతీష్ కుమార్ తెలిపారు. సిల్క్ ఇండియా ఎగ్జిబిషన్ యొక్క ప్రత్యేకత గురించి తెలుపుతూ చేనేత కళాకారులు ఎంతో శ్రమతో, నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఇండియాలోని 18 రాష్ట్రాల నుంచి రూపొందించిన ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసి ప్రోత్సహించాలని కోరారు.

తహశీల్దార్ల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం, గోకవరం

ఉండ్రాజవరం తహసీల్దార్‌గా పిఎన్‌డి.ప్రసాద్ శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు తహశీల్దార్‌గా సార్వత్రిక ఎన్నికల వరకు విధులు నిర్వహించిన ప్రసాద్ బదిలీపై ఉండ్రాజవరం వచ్చారు. 1998-2001 మధ్యకాలంలో సిఎస్ఆర్ఐగా ఉండ్రాజవరంలో ఆయన పని చేశారు. ఆయన మాట్లాడుతూ ఉండ్రాజవరం తహసీల్దారుగా రావడం సొంత ఇంటికి చేరుకున్నట్టు ఉందన్నారు. ప్రజా నాయకులు, ప్రజలు, అధికారులు, సిబ్బంది సహకారంతో మండలాన్ని అభివద్ధి పైపు పయనింప చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఆయనకు వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, స్వాగతం పలికారు.

గోకవరం తహశీల్దారుగా సరస్వతి

గోకవరం తహశీల్దారుగా వై.సరస్వతి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆమె కృష్ణా జిల్లాలో విధులు నిర్వహించి, బదిలీపై గోకవరం వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సరస్వతికి డిప్యూటీ తహశీల్దారు అంబటి రజిని, విఆర్ఒలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి నిరసన

చాగల్లు : చాగల్లులో అంబేద్కర్ వద్ద శుక్రవారం వైసిపి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలారి వెంకట్రావు ఆధ్వర్యాన నిరసన తెలిపారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న శిలా ఫలకానికి మాజీ సిఎం వైఎస్.జగన్ పేరు తొలగించేందుకు ఎన్‌డిఎ కూటమి నాయకులు ప్రయత్నించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

డాక్టర్ ఎల్లాప్రగడకు ఘన నివాళి

తాళ్లపూడి : వైద్యశాస్త్రంలో ప్రావీణ్యత పొంది రక్తహీనత, క్షయ, బోదకాలు వంటి ఎన్నో వ్యాధులకు మందులు కనిపెట్టిన డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు వైద్య రంగానికి అందించిన సేవలు మరువలేనివని రాగోలపల్లి ఎంపీపీ పాఠశాల హెచ్ఎం దున్నా దుర్గారావు అన్నారు. భారతీయ వైద్య శాస్త్రజ్ఞుడు ఎల్లాప్రగడ వర్ధంతి సందర్భంగా సుబ్బారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

కోర్టు స్టేతో కట్టడం తొలగింపు నిలుపుదల

ప్రజాశక్తి-గోపాలపురం

చిట్యాలలో పంచాయతీని ఆనుకుని ఉన్న గ్రామకంఠం భూమి ఆక్రమించుకుని అక్రమ నిర్మాణం చేపట్టి ఒక కుటుంబం నివాసం ఉంటోంది. వారికి నోటీసులు ఇచ్చిన అనంతరం ఆ నిర్మాణాన్ని తొలగించేందుకు పంచాయతీ, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం శుక్రవారం రంగం సిద్ధం చేశారు. కోర్టు స్టే ఇచ్చినట్లు సమాచారం అందడంతో అక్రమ కట్టడం తొలగింపు తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు పంచాయతీ కార్యదర్శి కె.సాంబమూర్తి తెలిపారు.

ఎమోషనల్ లెర్నింగ్‌పై శిక్షణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక ప్రభుత్వ కళాశాల, నోడల్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సోషల్ ఎమోషనల్ లెర్నింగ్‌పై డిగ్రీ కళాశాల అధ్యాపకులకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమాన్ని కళాశాల ఉన్నత విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఈ స్కిల్ కోర్సుల ప్రాధాన్యతను గురించి అధ్యాపకులకు వివరించారు. అధ్యాపకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు చక్కటి నైపుణ్య బోధన చెయ్యాలని సూచించారు. ఆర్ట్స్ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రామచంద్ర ఆర్‌కె మాట్లాడారు. రిసోర్స్ సెంటర్ నుంచి దాదాపు 44 మంది అధ్యాపకులు, 16 మంది కీ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

కార్టూన్ 'నిజం'



గోకవరంలో విద్యార్థుల ర్యాలీ

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

హర్ ఘర్ తిరంగా ర్యాలీలను శుక్రవారం పలుచోట్ల ఉత్సాహంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం టి.సత్యనారాయణ ఎస్ఎంసి అధ్యక్షురాలు గారపాటి సత్య అధ్యక్షతన నిర్వహిరంచారు. ఉప సర్పంచ్ వెలుగుబంటి నాని, ఉపాధ్యాయుడు జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉండ్రాజవరం మండల పరిషత్ కార్యాలయం ర్యాలీని ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి ప్రారంభించారు. ఎంపిడిఒ జెడివి.ప్రసాద్, ఎఇలు ఆర్ భగవన్నారాయణ, ఎస్.భవాని, ఎంఇఒలు సక్సేనా రాజు, డిఎస్ జ్యోత్స్న, వ్యవసాయ అధికారి ఎం.విశ్వాస రావు, ఎపిఎం ఎ.నాగలక్ష్మి, జెసత్యనారాయణ పాల్గొన్నారు.

తాళ్లపూడి ఎంపిడిఒ రమణ వేగేశ్వరపురంలో అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఆర్‌డబ్ల్యు ఎస్ఇ నూర్జహాన్, ఎంఇఒలు బాలామణి, నెహ్రూ పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

గోకవరం మండల కేంద్రంలో ఎంపిడిఒ గోవిందు ర్యాలీని ప్రారంభించారు. టి.శ్రీనివాస్ రావు, సత్య వెంకటరెడ్డి, ఇనకోటి బాపన్న దొర, బత్తుల వెంకన్న బాబు, గవిడి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుతాసుపత్రిలో రోగులకు భోజన వసతి

ప్రజాశక్తి - నిడదవోలు

పేద రోగులకు సేవ చేయడంలోనే మనసుకు నిజమైన ఆత్మసంతప్తి లభిస్తుందని రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కారింకి సాయిబాబు అన్నారు. నిడదవోలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కారింకి సాయిబాబు, భగవతి దంపతుల కుమారుడు సంపత్ సత్య వరప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆయన ఆర్థిక సహకారంతో రోగులు, వారి సహాయకులకు 80 మందికి భోజనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కోశాధికారి కోటిపల్లి పండు, కేదారిశెట్టి రవికుమార్, చిక్కాల రాజా, సానేపు వెంకట సుబ్బారావు, ఎండీ ఫయాజ్, గిద్ద వేణు, సందీప్, కందగట్ల అయ్యప్పగుప్తా, ఆదికోటేశ్వరరావు, కనకేష్ రెడ్డి, రోటరీ సభ్యులు, సత్య సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

న్యాయ సలహాలు, సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-గోపాలపురం

న్యాయ సేవధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయ సలహాలు, సేవలు అందిస్తామని ప్రజలు సద్వినియం చేసుకోవాలని ప్యానల్ అడ్వకేట్ జె.చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం గోపాలపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో న్యాయ అవగాహన సదస్సులో చంద్రశేఖర్ మాట్లాడారు. రాష్ట్ర , జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు కొవ్వూరు మండల న్యాయ సేవాధికారాల సంస్థల అధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. పింఛన్లకు దరఖాస్తు చేసిన అందని అర్హులైన వారను ప్యానెల్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రంలో పిఎల్‌వి.రత్నకిశోర్, పంచాయతీ కార్యదర్శి ఎస్.చిన వెంకాయమ్మ పాల్గొన్నారు.

తహశీల్దార్ పోసిబాబుకు అభినందన

ప్రజాశక్తి-కడియం

కడియం నూతన తహశీల్దార్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన కంగల పోసిబాబును పలువురు శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు. ఎంఎస్ఒ కె.సూర్య ప్రభాకర్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ల సంఘం ప్రెసిడెంట్ గెడ్డం పథ్వీరాజ్, దాసరి ముత్యం, కామేశ్వరరావు, శ్రీను, నాగేశ్వరరావు, ఆదినారాయణ, నిర్మలకుమారి కలిసి మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు.

మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులకు శిక్ష

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు జరిమానా, తగిన శిక్షలు ఉంటాయని ఎస్ఐ వి.అప్పలరాజు హెచ్చరించారు. ఉండ్రాజవరం, పాలంగి సరిహద్దులో శుక్రవారం ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. త్రిబుల్ రైడింగ్, మైనర్స్ డ్రైవింగ్ శిక్షార్హమని తెలిపారు.

ఎస్ఐ పవన్‌కుమార్‌కు అభినందన

ప్రజాశక్తి- గోకవరం

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ విఎన్‌వి.పవన్ కుమార్‌ను శుక్రవారం జనసేన పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పదిలం మురళి,గవిని దుర్గాప్రసాద్, గాజింగం రామలింగేశ్వరరావు, వీరవల్లి పోసిబాబు, ప్రగడ ప్రభ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సుబ్బాయమ్మపేట గ్రామానికి చెందిన బోండా నాగరాజు(48) విద్యుత్ షాక్‌కు గురియై మృతి చెందాడు. శుక్రవారం సుబ్బాయ్యమ్మపేట గ్రామంలో కొత్తగా నిర్మించుకుంటున్న గృహానికి సంబంధించి గోడలు తడిపేందుకు మోటర్ స్విచ్ ఆన్ చేయగా ప్రమాదవశాత్తు అతడు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతిని కుమారుడు భవానీ శంకర్ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి - నల్లజర్ల

ఒక యువతి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం సాయంత్రం నల్లజర్ల మండలం గంటవారి గూడెంలో చోటు చేసుకుంది స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్‌సి కాలనీకి చెందిన పెనుమాక శ్రీను సుశీల దంపతుల కుమార్తె లక్ష్మి (18) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె స్థానికంగా ఉన్న మెడికల్ షాపులో పని చేసేది. ఆ పక్కనే ఉన్న బార్బర్ షాప్‌లో పనిచేసే కొ యువకుడితో ప్రేమలో పడినట్లు సమాచారం. ఏమైందో ఏమో శుక్రవారం ఇంట్లో ఉరివేసుకుని చనిపోవడంతో తల్లిదండ్రులతో పాటు బంధువుల రోదనలు మిన్నంటాయి.

ఇద్దరు ఎఎన్‌ఎంలపై కేసు నమోదు

ప్రజాశక్తి-రాజానగరం

మండలంలో తూర్పు గానుగూడెంలో చట్ట వ్యతిరేకంగా, ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించకుండా ఆడపిల్లను వేరొకరికి అప్పగించిన కేసు విషయంలో ఇద్దరు ఎఎన్‌ఎంలపై కేసు నమోదుకు కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై వాస్తవాలను విచారణ చెపట్టాలని ఐసిడిఎస్ పీడీని ఆదేశించారు. ప్రత్యక్షంగా సంబంధం ఉన్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది చిక్కాల అనురాధ, పేకల గంగమ్మపై రాజానగరం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఆడపిల్లను రాజమహేంద్రవరం చోల్డ్ కేర్ హోమ్‌కు తరలించి సంరక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాజ్ కుమార్‌ను ఆదేశించినట్టు తెలిపారు. పిల్లలను దత్తత తీసుకునే క్రమంలో తప్పనిసరిగా చట్ట పరిధిలో, ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలన్నారు. చట్ట వ్యతిరేకంగా పిల్లలను దత్తత తీసుకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

.రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - కాజులూరు

ద్రాక్షారామ-యానం రహదారిలో గొప్పిరేవు వద్ద జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. గొల్లపాలెం పోలీసులు చెప్పిన వివరాలు ప్రకారం.. రాజానగరం మండలం ముక్కినాడకు చెందిన పలువురు యువకులు మండలంలోని తనుమల్లలోని శుభ కార్యక్రమానికి హాజరై, యానాం వెళ్ళి తిరుగు ప్రయాణంలో మోటార్ సైకిళ్ళపై వస్తుండగా కోలంక శివారు గొప్పిరేవు వంతెన మలుపు వద్ద ఎదురుగా వస్తున్న బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మేకల నాగయ్య(18) మృతి చెందాడు. మరో వ్యక్తి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ తులసీరామ్, ఎఎస్ఐ డేవిడ్ పరిశీలించారు. మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ముమ్మరంగా నాట్లు వేస్తున్న కూలీలు

మండలంలో ఖరీఫ్ కళ

ప్రజాశక్తి - రౌతులపూడి

వర్షాలు విరివిగా పడటంతో మండలంలో ఖరీఫ్ వరి నాట్లు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది కొంచెం ఆలస్యం అయినప్పటికీ వరి సాగు చేసేందుకు రైతులు ఉత్సాహం చూపుతున్నారు. ఏకధాటిగా విస్తీర్ణంగా వర్షాలు పడటంతో ఎక్కడికక్కడ నీటి ట్యాంకులు పూర్తిస్థాయిలో నిండుకున్నాయి. మండలంలోని రౌతులపూడి, బలరామపురం, గుమ్మరేగుల, శృంగవరం, పిచామవరం, ఎ.మల్లవరం, ఎల్ఆర్ పాలెం, గిడజం, ఎస్.అగ్రహారం గ్రామాల్లో వరి నాట్లు మమ్మరం అయ్యాయి. మండలంలో సుమారు 5 వేల ఎకరాల్లో వరి సాగు జరుగుతోంది. ఇప్పటికే సుమారు 2 వేల ఎకరాల్లో వరినాట్లు పూర్తి అయినట్లు వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు చెప్పారు. పది రోజుల్లో మండలంలో పూర్తిస్థాయి వరినట్లు పూర్తవుతాయని ఆయన వెల్లడించారు. నీటి నిల్వలు పుష్కలంగా ఉండటంతో ఈ ఏడాది ఖరీఫ్‌లో మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రైల్వే తత్కాల్ మాఫియా అరికట్టాలి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ రైల్వేస్టేషన్ కౌంటర్లలో తత్కాల్ రైల్వే టికెట్స్ మాఫియాను అరికట్టాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం వేళల కౌంటర్లలో ముందుగా బిచ్చగాళ్లను, అపరిచితులను నిలబెట్టి బుకింగ్ సమయంలో మాఫియా వ్యక్తి ప్రవేశించి ఒకరికి ఐదు టికెట్లు వంతున ఆధార్ ప్రతులు అందించి తత్కాల్ పట్టుకుపోతున్నారని ఆరోపించారు. ఒక్క టిక్కెట్ మీద మూడు వందల నుంచి ఐదు వందల రూపాయల అదనపు ఆదాయం వచ్చేలా అమ్మకాలు జరుగుతున్నాయని విమర్శంచారు. ఈ చర్యతో సాధారణ ప్రజలు తత్కాల్ పొందడం గగన తరంగా ఉందన్నారు. తక్షణమే రైల్వే అధికారులు దీనిపై దృష్టి సారించి మాఫియాను అరికట్టాలన్నారు.

క్లీన్ సిటీకి ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా పారిశుధ్య సిబ్బందికి అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు. శుక్రవారం పారిశుధ్య నిర్వహణ పనుల తనిఖీల్లో భాగంగా కొండయ్యాపాలెంలో శానిటేషన్ పనులను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ ఎలా జరుగుతున్నదీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణ ఎలా జరుగుతుంది ఆ చెత్త తరలింపు తదితర విషయాలపై ఆరా తీశారు.

తహశీల్దార్ల నియామకాలకు ఉత్తర్వులు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లాలో 21 మంది తహశీల్దార్‌లను నియమిస్తూ కలెక్టర్ షాన్ మోహన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్ కార్యాలయ మెజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెండెంట్‌గా ఎ.విశ్వనాథశాస్త్రి, ల్యాండ్ రిఫార్మ్స్ ఆర్థరైజ్డ్ ఆఫీసర్ స్పెషల్ తహశీల్దార్‌గా కె.రఘురామయ్య, కాకినాడ ఆర్‌డిఒ కార్యాలయ ఎఒగా పి.త్రినాథరావు, కాకినాడ ఆర్‌డిఒ కార్యాలయం కెఆర్‌ఆర్‌సి తహశీల్దారుగా వి.అమ్మాజీ, తొండంగి తహశీల్దార్‌గా విఎస్‌వివికెవిఆర్ .మొరార్జీ, కోటనందూరుకి టి.సుభాష్, తునికి జివిఎస్.ప్రసాద్, జగ్గంపేటకి జెవిఆర్.రమేష్, కిర్లంపూడికి జె.చిరంజీవి, ప్రత్తిపాడుకు ఎం.సూర్యప్రభ, ఏలేశ్వరంకి ఆర్‌వి.వెంకటేశ్వరరావు, రౌతులపూడికి కెవి,మాధవరావు, శంఖవరంకు ఎస్ పోతురాజు, పెద్దాపురంకి సిహెచ్. వెంకటలక్ష్మి, సామర్లకోటకి కె.చంద్రశేఖర రెడ్డి, పిఠాపురంకి ఎస్‌ఎల్‌ఎన్.కుమారి, యు.కొత్తపల్లికి జి.చిన్నారావు, గొల్లప్రోలుకి కెవివి. సత్యనారాయణ, కాకినాడ అర్బన్‌కి వి.జితేంద్ర, కరపకి పివివి.గోపాలకృష్ణ, కాజులూరుకి ఎల్.శివకుమార్‌లను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

12న కాకినాడలో జాబ్ మేళా

ప్రజాశక్తి - కాకినాడ

వికాస ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో హెచ్‌డిఎఫ్‌సి కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్, సిఎంఆర్ టెక్స్‌టైల్స్, జ్యువలరీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్, క్యాషియర్, సెక్యూరిటీ, రాక్మెన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, డిక్సాన్, హోండాయ్ కంపెనీల్లో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పై ఉద్యోగాలకు ఎస్-ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో, డిగ్రీ, బి.టెక్ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులన్నారు.ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 12వ తేదీ సోమవారం వికాస కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్సులతో సహా హాజరుకావలన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పిఠాపురం

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు అన్నారు. శుక్రవారం స్థానిక భగత్ సింగ్ కాలనీలో ఎలిమెంటరీ స్కూలు వద్ద మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. అక్కడ పలువురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, తగు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయరాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.రాజారావు, ఎజిపి శాఖ నాగేశ్వరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

డిఇఒ ఆకస్మిక తనిఖీలు, పలువురుకి నోటీసులు

ప్రజాశక్తి - తాళ్ళరేవు

మండలంలోని పలు పాఠశాలలను డిఇఒ రమేష్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కొత్తూరు పాఠశాల హెచ్ఎం జనవరి నుంచి ఇప్పటివరకు 35 సెలవులు పెట్టడం, సరియైన సెలవు రికార్డులు నిర్వహణ లేకపోవడంతో హెచ్ఎం కె.అనితకు షోకాజ్ నోటీసు జారీచేశారు. కోరంగిలో హైస్కూల్‌ను సందర్శించారు, రెమిడియల్ తరగతులు నిర్వహించకపోవడంపై హెచ్ఎంతోపాటు, ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు ఎ.మంగాయమ్మ, ఎం.ఉమ పాల్గొన్నారు.

బస్ షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట భీమేశ్వరాలయం వద్ద సామర్లకోట - కాకినాడ కెనాల్ రోడ్డులో ఇనుప వంతెన వద్ద బస్ షెల్టర్ నిర్మాణ పనులకు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భీమేశ్వర ఆలయ కాయనిర్వాహనాధికారి బళ్ళ నీలకంఠం, దాత అంజన్‌కుమార్, టిడిపి నాయకులు కంటే బాబు, కుమార స్వామి, బులుసు వాసు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు

భూమి పూజ చేస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

యానాం వార్తలు

విద్యాశాఖ సెక్రెటరీ పి జవహర్‌తో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

విద్యాశాఖ సెక్రటరీతో ఎంఎల్ఎ భేటీ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి విద్యాశాఖ సెక్రటరీ పి.జవహర్‌తో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విద్యాశాఖకు సంబంధించి పది అంశాలపై చర్చించారు. వివిధ ప్రభుత్వ పాఠశాలలో పేరా టీచర్స్ గా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ పద్ధతిలో తీసుకోవాలన్నారు. హౌస్ కీపింగ్‌లో పనిచేస్తున్న 12 మందికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.

ఎరుపురంగు రేషన్ కార్డులు ఇవ్వాలి

ప్రజాశక్తి - యానాం

రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దారిద్ర్య రేఖకు దిగువనున్న వారికి ఎరుపు రంగు రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలకు రేషన్ కార్డులు మంజూరు కాలేదని, కనీసం పసుపు రంగు రేషన్ కార్డులు కూడా ప్రభుత్వం అందజేయలేదని ఆరోపించారు. అంతేకాకుండా పసుపు రంగు రేషన్ కార్డు నుంచి ఎరుపు రంగు కార్డుకు మార్చాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న డిఇఒ రమేష్, ఇతరులు

12న జిల్లా స్థాయి పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

జీవవైవిధ్య పరిరక్షణపై డిబేట్, వక్తృత్వం, లఘు చిత్రాల పోటీలను జయప్రదం చేయాలని డిఇఒ పి.రమేష్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఇందుకు సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎపి రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో జీవ వైవిధ్య పరిరక్షణ విద్యార్థుల పాత్ర అనే విషయం మీద డిబేట్, వక్తృత్వం లఘు చిత్రాల పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 12వ తేదీన జెఎన్‌టియుకెలోని సెనేట్ హాల్లో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డివైఇఒ ఎన్.వెంకటేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి ఎమ్.శ్రీనివాస్‌వినీల్, జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి కె.వెంకట్రావు, నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కెవికె.మహేశ్వరరావు, బాలల సైన్స్ కాంగ్రెసు జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.1,16,116 విరాళం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామి ఆలయంలో నిత్యాన్నదానానికి విశాఖప ట్నంకు చెందిన కాకరపర్తి రఘు, శిరీష దంపతులు రూ.1,16,116 విరాళాన్ని ఆలయ కార్య నిర్వహణాధికారి వడ్డి శ్రీనివాస్ అందుకున్నారు. ఆలయ అర్చకులు పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు ఆధ్వర్యంలో దాతలకు ప్రసాదాలు అందజేశారు.

12 నుంచి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలో ఆయా గ్రామాల సర్పంచులు, గ్రేడ్ వన్ నుంచి 5 వరకూ ఉన్న పంచాయతీ కార్యదర్శులకు 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకూ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ హనుమంతరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ఈ శిక్షణా తరగతుల సందర్భంగా భోజనం వసతిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సర్పంచులు వారి వారి ఆధార్ కార్డ్ జిరాక్సు కాపీలను తీసుకురావాలని సూచించారు. ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఈ శిక్షణా తరగతులు జరుగుతాయని ఆయన తెలిపారు.

నూరు శాతం పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - గండేపల్లి

ఈ నెల 10వ తేదీలోపు నూరుశాతం పంట నమోదును చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి తెలిపారు. శుక్రవారం మండలంలోని మల్లేపల్లి, తాళ్ళూరు, సూరంపాలెం గ్రామాల్లో ఆయన క్షేత్రస్థాయి పర్యటన చేసి ఈ-పంట నమోదుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని రైతులందరూ విధిగా సెప్టెంబర్ 10 లోపు పంట నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పొందవచ్చన్నారు.

న్యాయం చేయాలంటూ వినతి

ప్రజాశక్తి - సామర్లకోట

సెలూన్ షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు న్యాయం చేయాలని బాధితులు తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా గత 20 ఏళ్లగా సెలూన్ షాపు పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నామని, అయితే దేవగురు ఈశ్వరరావు అనే వ్యక్తి సెలూన్ షాపు వెనకాల ఎటువంటి అనుమతులు లేకుండా వాణిజ్య సముదాయం నిర్మించి తమ షాపును తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని సంఘం నాయకులు తహశీల్దార్‌కు వివరించారు. తమ విద్యుత్ కనెక్షన్‌ను తొలగించడం అన్యాయమన్నారు. దీనిపై విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధన్వంతరి నాయి బ్రాహ్మణ సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

విద్యాకమిటీ చైర్మన్ ను అభినందిస్తున్న మంత్రి సుభాష్

విద్యాకమిటీ చైర్మన్‌కు అభినందనలు

ప్రజాశక్తి -ఐ.పోలవరం

మురమళ్ళ గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న జెడ్‌పి ఉన్నత పాఠశాలలో నిర్వహించ విద్యాకమిటీ ఎన్నికలో చైర్మన్ గా విత్తనాల సత్యమూర్తి ఎన్నికయ్యారు. ఈ సందర్భగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ ను శుక్రవారం అమలాపురంలో ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సత్యమూర్తి ని శాలువా కప్పి పూలమాలతో మంత్రి అభినదించారు.

'గురుకుల' ఎస్ఎంసి కమిటీ చైర్మన్‌గా 'నల్లా'

ముమ్మిడివరం తానేలంక పంచాయతీ పరిధిలోని అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మేనేజ్మెంట్ కమిటి కి జరిగిన ఎన్నికల్లో చైర్మన్‌గా వీర వెంకట సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా డి. స్వరూప లు ఎన్నికయ్యారు. వీరి తో పాటు సభ్యులుగా 16 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రిన్సిపల్ గంగా భవాని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యవర్గాన్ని అధికారులు, పాటశాల ఉపాధ్యాయులు అభినందించారు.

5కె మారథాన్ విజయవంతం

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో యూత్ ఫెస్ట్ 5కె రన్ మారథాన్ విజయవంతమైందని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టి బీ నియంత్రణ అధికారి సిహెచ్ వి భరత లక్ష్మి, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 5కె రన్ ర్యాలీలో జిల్లా లోని వివిధ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు జిల్లా అదనపు సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఖాదర్ బాషా యువతని ఉద్దేశించి మాట్లాడారన్నారు.

అంబాజీపేట తహశీల్దార్‌గా వెంకటేశ్వరి

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట తహశీల్దార్‌గా జె.వెంకటేశ్వరి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె ఆకివీడులో విధులు నిర్వహించి బదిలీపై అంబాజీపేట లో బాధ్యతలు తీసుకున్నారు. బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరికి విఆర్‌ఒలు, రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ఆదివాసి దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-అమలాపురం

ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు శుక్రవారం జిల్లా స్థాయిలో ఘనంగా స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసీల ఆశయాలను గిరిజనులు ఆదర్శం స్ఫూర్తిగా తీసుకొని గిరిజన అభివృద్ధికై ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'భవిత'లో న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక భవిత స్కూల్ లో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు ముమ్మిడివరం జూనియర్ కోర్టు సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పాఠశాలలో మౌళిక వసతులు సక్రమంగా ఉన్నాయా అందుతున్న సౌకర్యాలు,ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు బి.రమణ శ్రీ ఆర్.ఉదయభాస్కరరావు, భవిత ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

S.OP.10/2024

Between:-
శ్రీమతి పరిగ ఉష ....Petitioner
And
Nill ....Respondent

PUBLIC NOTIC

పైన ఉదహరించిన దావా గ్రంధంలోని పిటీషనరు అయిన శ్రీమతి పరిగ ఉష గారు వారి మనుమడు అయిన late చింతపల్లి సత్యన్నారాయణ s/o చింతపల్లి బద్రినాధ్ గారి వారసురాలని,వారసత్వ సర్టిఫికేట్ యిప్పించమని పైదావా వేసినందున ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరవున్నా **13-08-2024** వ తేదిన స్వయంగాగాని, ప్లీడరు గారి ద్వారా గాని వారి అభ్యంతరములను ఉ 10-30 గంటలకు హాజరై తెలియచేయవలేను. తదుపరి వచ్చు క్లైములు చెల్లవు, నష్టపోవుదురు అని యావన్మందికి యిందు మూలంగా తెలియచేయడమైనది.

BY ORDER OF HON'COURT
K.L.R.Prakash
Advocate/Notary
రాజమండ్రి Rajamahendravaram
06-08-24 8639631123

దస్తావేజులు పోయినవి

నేను పిఠాపురం కాపురస్తుడనైన కోజ్జవరపు మహాలక్ష్మి గారి కుమారుడు కోజ్జవరపు భద్రరావు మరియు భద్రరావు గారి భార్య పాపారత్నం గారి వద్ద పిఠాపురం 1వ వార్డు అగ్రహారం నందు డోర్ నెం. 1-3-12 ఇల్లు మరియు స్థలం కొనుగోలు చేసి క్రియ దస్తావేజు పొందియున్నాను. సదరు **క్రియ దస్తావేజు ది. 04-02-2002, నెం. 2451/2002 ను ది. 04-07-2024**న నా ఇంటి నుండి జిరాక్స్ తీయించు నిమిత్తం మెయిన్‌రోడ్డుకు తీసుకుని వెళ్ళగా సదరు దస్తావేజు మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది చిరునామాలో అందజేయగలరు.

ఇట్లు: చిందాడ రత్నశ్రీ
తండ్రి: దేవిడ్‌రాజు, తారకరామ నగర్
పిఠాపురం, కాకినాడ జిల్లా

సర్టిఫికేట్ పడిపోయినది

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, మొండేపులంక, గ్రామానికి చెందిన తోలేటి రాజేష్ కుమార్, తండ్రి: వీర వెంకట సత్యనారాయణ నా పదవ తరగతి సర్టిఫికేట్ మొండెపులంక నుండి పి.గన్నవరం సెంటర్‌కు జిరాక్స్ కొరకు వెళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికొనవారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అడ్రస్: తోలేటి రాజేష్ కుమార్,
S/O. వీర వెంకట సత్యనారాయణ
డో.నెం. 4-116, మొండేపులంక గ్రామం,
పి.గన్నవరం మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
పిన్ కోడ్: 533240, సెల్. 7997047989

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ముమ్మిడివరం వారి కోర్టులో

O.S. No. 101/2021

Between:
State Bank of India, Mummidivaram, Represented by its Branch Manager, Mummidivaram -వాది
AND
Kudupudi Venkateswara Rao and Others -ప్రతివాదులు

To:
D-3: మట్టపర్తి రేవతి, W/o. రామకృష్ణ, డో.నెం. 7-272/1, వేట్లపాలెం, H/o. కాట్రేనికోన, కాట్రేనికోన మండలం.

ఈ పై నెంబర్ దావాను వాది మీపై మీరు వాది గారి బ్యాంకుకు చెల్లించవలసిన తనఖా బాకీ వసూలు నిమిత్తం మీ పై కోర్టులో దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీకు సమన్లు నిమిత్తం మరియు మీ హాజరు నిమిత్తం **వాయిదా 12-08-2024వ తేదీ అయి వున్నది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10.30 గం॥ ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ వారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. అట్లు కాని యెడల మీ పరోక్షమందున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
శ్రీమతి జయంతి కనకదుర్గ
గుత్తుల శ్రీనివాసరావు
అడ్వకేట్స్, అమలాపురం
ముమ్మిడివరం సెల్: 8500348114
తేది: 02-08-2024 9440528135

YELESWARAM NAGAR PANCHAYAT

e-Procurement Notice

Online tenders are invited for ROC. No. 90/2024/E1, Dt. 09-08-2024 Desiltation works - 8 & General Work - 1 Estimate amount of Rs. 25.46 Lakhs. Last date of receipt of tenders on or before Dt. 16-08-2024 up to 5.30 P.M. Further details can be seen at www.tender.apeprocurement.gov.in

Contact Number: 9652065430, 9652065431

Sd/- COMMISSIONER
YELESWARAM NAGAR PANCHAYAT

మహారాజశ్రీ 2వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 413/2023

Between:
Bathina Soma Raju @ Raju, S/o. Naga Bhushan, Hindu, aged 34 years, Carpenter, resident of Door No. 12-12-18/1, Moolagayya, Bathinavarai Street, Aryapuram, Rajahmundry. ...Plaintiff
AND
Chelluboyina Uma Shankar, S/o. Pydiraju, Hindu, aged 31 years, Door No. 12-10, Dhullipala vari Veedhi, Seetampeta, Rajahmundry, E.G.Dist., ...Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 30-9-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి పి.నందకిషోర్
07-8-2024 అడ్వకేట్, రాజమండ్రి

IN THE COURT OF HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: RAJAMAHENDRAVARAM

O.S NO: 663 /2023

Between:
State Bank of India, Bazar Branch, Rajahmundry Rep. by its Branch Manager ...Plaintiff
VS
Pattapu Amar Devan ...Defendant

SUMMONS

To
Pattapu Amar Devan
S/O Rama Rao, D.NO: 6-206,
Flat NO: S2, Bharati Apartment,
Near Manish Function Hall,
Konthamuru,
RAJAHMUNDRY – 533102.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount **Rs 7,94,034/-** together with subsequent interest and other reliefs. The above suit stand posted to 29-08-2024 for your appearance either in person or through a pleader on the above-mentioned date in the said court at 10.30 A.M to answer the claim, failing which the matter will be disposed of as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate,
Rajamahendravaram.
Cell: 9059549017

IN THE COURT OF HONOURABLE V ADDL. JUNIOR CIVIL JUDGE AT: RAJAMAHENDRAVARAM

O.S NO: 105 /2023

Between:
State Bank of India, RASMEC & SARC, Rajahmundry Rep. by its Manager ...Plaintiff
VS
Maddirala Ram Mohan Rao ...Defendant

SUMMONS

To
Maddirala Ram Mohan Rao
S/O Satyanarayana,
D.NO: 10-65,
Amarasilpi Jakkanna Street,
BICCAVOLU,
East Godavari District.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount **Rs 6,21,082/-** together with subsequent interest and other reliefs. The above suit stand posted to **22-08-2024** for your appearance either in person or through a pleader on the above-mentioned date in the said **court at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed of as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate,
Rajamahendravaram.
Cell: 9059549017

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, బడుగువానిలంక గ్రామం, డో.నెం. 2-31/2 కాపురస్తుడైన **జాన సుబ్బన్న గారి కుమారుడు జాన చిన సత్యనారాయణ** గారిచ్చిన సంజాయిషీపై ఈ ప్రకటన జారీ చేయడమైనది.

1. నా క్లయింటు రిజిష్టర్డు **దస్తావేజు నెం. 670/2014, తేది. 02-04-2014 మరియు లింకు దస్తావేజు నెం. 1352/1958, తేది. 06-08-1958, SRO, ఆలమూరు, బడుగువానిలంక** సర్వే నెం. 117-5 లో 72-6 చ॥గ॥లతో కూడిన డాబా ఇల్లు డోర్ నెం. 2-39 గల దస్తావేజులు దివి. 08-07-2024వ తేదిన సుమారు ఉదయం 11 గం॥లకు బడుగువానిలంక నుండి ఆలమూరు గ్రామానికి పై దస్తావేజులు బ్యాగ్‌లో పెట్టుకుని ఆటోలో వెళ్ళుచుండగా బ్యాగ్‌తో సహా సదరు దస్తావేజులు మార్గ మధ్యమంలో పడిపోయినవి. ఎవ్వరికైనా దొరికినచో నా క్లయింటు (సెల్ నెం. 99087 09992) కు గాని, నాకు గాని మూడు రోజులలో తెలియచేయండి. సదరు దస్తావేజులుపై తనఖాలు, తాకట్లు, అమ్మకాలు, వగైరాలు చేసిన అవి చెల్లనేరవు.

అల్లంకి రఘురామ్
అడ్వకేట్ - నోటరీ
పెద్దవీధి, జాంపేట, రాజమహేంద్రవరం
రాజమహేంద్రవరం తూ॥గో॥జిల్లా
09-8-2024 సెల్: 9247465589

మహారాజశ్రీ 8 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు ప్రత్యేక మహిళా కోర్టు, రాజమహేంద్రవరం

(మైనర్ అయిన పెంటపాటి యతీశ్వర్ వయస్సు9 సం॥ కొరకు)

G.O.P. NO. 49/2024

Between:
పెంటపాటి వీర వెంకటలక్ష్మి ...పిటీషనర్
AND
నిల్ ...రెస్పాండెంట్లు

పై నెంబర్ గార్డియన్ O.P. లో మైనరు అయిన పెంటపాటి యతీశ్వర్‌కి చెందిన ఈక్రింది షెడ్యులు ఆస్తిని మైనరు చదువు మరియు పోషణ వగైరా అవసరములు నిమిత్తం విక్రయించుటకు అనుమతి కోరుచూ మరియు పెంటపాటి వీరవెంకటలక్ష్మి గారిని గార్డియన్‌గా నియమించమని కోరుచూ దాఖలు చేసిన GOP గ్రంధం పైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల **ది.29-08-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥కు** పై కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణను తెలియజేసుకొనవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

మైనర్ యొక్క ఆస్తి వివరములు

తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం, శ్రీ సీతానగరం సబ్ రిజిస్ట్రారులో చేరిన చినకొండేపూడి గ్రామ పంచాయితీకి చెందిన చినకొండేపూడి గ్రామం తాలూకు జి.మె.రి.నెం. 354/2 రు దాఖలా య. 1.00 ట్లులో ఉత్తరం వైపు య. 0.49ట్లు భూమికి హద్దులు.

తూర్పు: పెంటపాటి వారి భూమి. **దక్షిణం:** పెంటపాటి నాగేశ్వరరావు గారి భూమి. **పడమర:** చింతలపూడి రామపుత్రయ్య గారి భూమి. **ఉత్తరం:** చిన్నం చింతాలమ్మ గారి భూమి.

రాజమండ్రి పి.నందకిషోర్
07-08-2024 అడ్వకేటు రాజమండ్రి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.P. No. 24/2024

Between:
Kamalesh Kumar, S/o. Lakha Ram, age 27 years, R/o. D.No. 32-11-17, Sri Godavari Mobiles, Ramba Urvasi Theatre Centre, Opp. Saibaba Temple, Mangalavarapu Peta, Rajamahendravaram ...Petitioner
AND
1) Ramdev Enterprises, S/o. Pularam Mali, age 42 years, R/o. K.V.R.Swamy Road, Nallamandu Sandu, Near Apsara Theatre, Municipal High School.
2) Rajeev Mali Sri Shiva Shakhti Mobiles, Opp. I Town Police Station, Main Road, Rajamahendravaram.
3) Parabaji Rajpurohit, S/o. Rajpurohit, age 45 years, R/o. Mahaveer Enterprises, Mobiles Sales / Spares, Vs Recharge.
4) Shanthi Lai, S/o. Rajpurohit, age 35 years, R/o. Cherupatnam, Korukonda Mandalam.
5) Ashok Kumar, S/o. Malaram Chowdary, Shop Address: No. 3245, City Central Mall, Mumbai Central, Maharastra.
6) Gopal Bhatis, S/o. Goparam Ganchi, age 40 years, R/o. D.No. 32-1-60, Mounika Navality, K.V.R.Swamy Road, Rajamahendravaram.
7) Narayana Singh, S/o. Not known, age 45, Shop No. 3503, City Centre, Mumbai, Maharastra.
8) M.K.Plus, O.G. Mobile Phone Accessories, Mumbai, Maharastra.
...Respondents

పై గ్రంధములో పిటీషనరు/డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్లుకు గాని, ఎవరికైనా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 28-08-2024వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.

వాయిదా: 28-08-2024

రాజమండ్రి దాసరి అమ్ములు
08-8-2024 అడ్వకేట్, రాజమండ్రి

నోటీసు

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, కాకినాడ

G.W.O.P. 59/2024

(in the matter of Minors 1. nakka Naga Sidvik Sai, 2. Nakka Sundari)

Between:
Nakka Sri Ram, S/o. (late) Yedukondalu, Hindu, aged 37, Cultivation, Door No. 3-126/4, Saibaba Temple Street, Repuru (V), Kakinada Rural Mandal - 533 006. ...Petitioner
AND
Nil ...Respondent

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనరు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో అనిర్దిష్టమైన తన సంతానము అయిన ఇరువురు మైనర్లకు చెందిన 2/3వ వంతు క్రియపర్చుటకు అనుమతి కోరుతూ పై నెంబరు గల పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌ను పై నెంబరు కోర్టులో **ది. 25-9-2024 తేదీని వాయిదా అయి వున్నది.** ఎవ్వరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై నెంబరు కోర్టులో **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను., లేని యెడల పరోక్షమునందు తీర్మానించబడును.

SCHEDULE

Kakinada District (Previously East Godavari District), Kakinada Sub Registry, Kakinada Rural Mandal, Repuru Village and Gram Panchayat, Zeroyithi Dry S.No. 99/2, an extent of Ac. 0.50 cents situated on Western side, out of Ac. 0.75 cents situated on Southern side of Ac. 1.40 cents within the following boundaries.

EAST: Remaining Land of Sri Nakka Sri Ram. **SOUTH:** Upputeru Canal. **WEST:** Land of Smt. Nakka Mangayamma. **NORTH:** Land of Mylapalli Siva Kumar to some extent and land of Nakka Kasi Eswara Rao to some extent.

The undivided share of both the minors which comes to 2/3rd in an extent of Ac. 0.50 cents with all easementary rights.

//By Order//
V.V.KESAVA RAMANA RAO
Advocate, Vinukondavari Street
Kakinada Kakinada-533001
Date:9-8-2024 Cell: 9848048497